# అల్లరి

ALLARI



## చెప్పుకోండి



- దాస్తే పిడికిలిలో దాగుతుంది, తీస్తే ఇల్లంతా పాకుతుంది?

  **- దీపం వెలుగు**

- చక్కని రాజుకు ఒళ్లంతా ముత్యాలు?

  **- మక్కజొన్న కంకి**

- ముగ్గురు సిపాయిలకు ఒక్కటే టోపి?

  **- తాటికాయ**

## కనుక్కోండి




**కింది బొమ్మ సరైన నీడ ఏదో కనుక్కోండి.**

## పెద్దల మాట



ఎంత గొప్పగా జీవించావో నీ చేతలు చెప్పాలి. ఎంత గొప్పగా మరణించావో ఇతరులు చెప్పాలి!

**- మహాత్మా గాంధీ.**

## తేడాలు కనిపెట్టండి







**ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 5 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.**

# తెలివి

## బెంగాలీ కథ

**ఒక ఊళ్లె** ఒక పెండ్లిల్ల పేరయ్య ఉండేటోడు. తిమ్మిని బమ్మి జేసి, ఉన్నది లేనిది బొంకిచ్చి, అందర్ని కిందిమీద జేసుట్ల ఆడు ఏక్ నంబర్! ఆల్ల ఊళ్లె ఒక ఆడివిల్లకు చానాకాలం సంది లగ్గం అయితలేదు. ఆమె జరంత కుంటుకుంట నడ్తది పాపం! గా అవిటితనం జూశి.. అయిన సంబందాలు ఒక్కటన్న అత్తలేవు. పిల్ల అవ్వయ్యలు రంధితోని పేరయ్యతాన గోస జెప్పుకొని.. పబ్బుతివట్టి బతిమ్లాడిండ్లు. ''ఎట్లనన్న సంబందం గలుపుత!'' అంట మాటిచ్చిండు పేరయ్య. అంతట్లకే పొరుగూర్ల ఒక పిల్లగాడున్నడని సోల్తచ్చింది. తెల్లారే లేశి ఆ ఊరికి పోయిండు. పిల్లగానికి గూడ జరంత కాలంకరుంది. కొంచెం కుంటుకుంట నడ్తడు. 'అమ్మయ్య!' అనుకుంట.. ఒగలగురించి ఒగలకు జెప్పుకుంట లగ్గం కాయం జేశిండు. ఓ మాంచి దినం జూశి.. గుళ్లె లగ్గం గూడ జేశిండు. పేరయ్య జేశిన సాయానికి ఖుషీ అయి.. పిలగాని తరుపోల్లచ్చి నూట పదార్లిచ్చి దండం బెట్టింర్రు. అంతట్లకే పిల్లోల్లు గూడ అచ్చి.. కట్నంబెట్టి దండం బెట్టింర్రు ఖుషీఖుషీగా! ఆళ్లందర్ని జూశి.. ''మీరెందుకు ఖుషీ అయితుంర్రో నాకెరుకే.. అవిటి పిల్లగానికి లగ్గమైందని మీరు.. అవిటి పిల్లకు లగ్గమైందని మీరు.. ఖుషీగున్నరు! మీకు ఎర్కలేని ముచ్చట ఇంకోటుందుల్ల.. ఆళ్లిద్దరూ ఒక్కతీరోల్లె!'' అనుకుంట ఒక్క ఉరుకు ఉరికిండు.

... ✍ పత్తిపాక మోహన్



## మీకు తెలుసా?

**కుక్కలకు** ఘ్రాణ శక్తి ఎక్కువ. మనిషి చూడలేని వాసనను కూడా ఇట్టే పస్తాయవి. అయితే, రుచి విషయానికి వచ్చేసరికి చాలా వెనకబడి ఉంటాయి. ఉప్పు, కారం.. ఇతర రుచుల్లో వాటికి పెద్దగా తేడా అనిపించదట. మనుషులతో పోలిస్తే కుక్కల నాలికపై రుచిమొగ్గలు 80శాతం తక్కువగా ఉండటమే ఇందుకు కారణం.



## టంగ్ ట్విస్టర్స్

How much wood would a woodchuck chuck



## పద్యం - భావం

**వృద్ధజన సేవ చేసిన,**
**బుద్ధి విశేషజ్ఞుఁడనుచుఁబూతచరితుఁడున్**
**సద్ధర్మశాలి యని బుధు**
**లిద్ధరఁ బొగడెదరు ప్రేమ యెసఁగ కుమారా!**

**తాత్పర్యం :** పెద్దలను ఎల్లప్పుడూ భక్తితో కొలవాలి. అప్పుడే అతణ్ని మంచి మనసు కలిగినవాడనీ, తెలివితేటలు ఎక్కువగా ఉండేవాడనీ, ధర్మం తెలిసిన వాడనీ లోకంలోని పెద్దలు పొగుడుతారు.